# పరిహారం

బి.వి. భద్రగిరీష్

ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది కథల పోటీలో ఎంపికైన రచన

ఫ్యాక్టరీలోని ఫర్నెస్ పక్కనున్న రోలర్ మిషన్ వెనుక నుంచి ఇవతలికి వచ్చాడు వీరేశం. నిలబడి చుట్టూ పరిశీలనగా చూసాడు. అయిదేళ్ల తరువాత మళ్లీ ఇప్పుడే రావడం. అది కూడా ఎవ్వరూ ఊహించలేనంత విచిత్రంగా. ఫ్యాక్టరీ బిల్డింగ్‌లో పెద్ద మార్పేమీలేదు. అయిదేళ్ల క్రితం ఫర్నెస్, రోలర్ మిషన్లు ఎక్కడ ఉండేవో ఇప్పుడూ అక్కడే ఉన్నాయి. శుభ్రతలో తేడా కనిపిస్తోంది. అప్పుడు ఫర్నెస్ చుట్టూ ఇనుము స్క్రాప్ అంతా చిందరవందరగా పడేసి ఉండేది. రోలర్ మిషన్ దగ్గర అసలు నిలబడేటట్లు ఉండేదికాదు. ఇప్పుడు కాస్త శుభ్రంగా ఉంది. స్క్రాప్ అంతా ఒక దగ్గరే పోగుచేసి వుంది. ఫర్నెస్ ఉన్న మూల ఇంతకుముందు చాలా చీకటిగా ఉండేది. ఫర్నెస్ మంట వెలుగులోనే పని చేసే వాళ్లు. ఇప్పుడు పైన రేకుల దగ్గర అద్దాల కిటికీలు అమర్చి కొంత వెలుగు పడేట్లు చేసారు. అయినా చీకటి పూర్తిగా పోలేదు. అతనా చీకటిలోనే నిలబడి ఉండడంతో ఎవ్వరూ అతన్ని చూడలేదు.

నడుచుకుంటూ మిషన్ల మధ్యలో ఉండే ఖాళీ స్థలంలోకి వచ్చాడు. అక్కడ పని చేస్తున్న అయిదారుగురు వర్కర్లు అతన్ని వింతగా చూసారు. 'ఎవరీ కొత్త మనిషి?' అన్నట్లు చూస్తున్నారు. వీరేశం వాళ్లని చూసాడు. 'కొత్త వర్కర్ అనుకుంటా. నన్ను గుర్తుపట్టలేదు' అనుకున్నాడు.

ఇంతలో ఇంకో మిషన్ పక్కనుంచి ఇవతలకొచ్చిన సత్యనారాయణ వీరేశాన్ని చూసాడు. అపనమ్మకంగా చూస్తూ నిలబడ్డాడు. వీరేశం సత్యనారాయణను గుర్తుపట్టాడు. అతను ఫ్యాక్టరీలో పాత వర్కరే. ఇంతలో సత్యనారాయణలో చలనం కలిగింది. కళ్లు నులుపుకున్నాడు.

ఆశ్చర్యంగా, ఆనందంగా "వీరేశం! నువ్వేనా?" అని గట్టిగా అరుస్తూ దగ్గరకొచ్చాడు.

మరి కాసేపట్లో వీరేశం తిరిగొచ్చాడన్న వార్త పాకిపోయింది. ఫ్యాక్టరీలో అయిదేళ్లక్రితం నుంచి పని చేస్తూ వీరేశాన్ని ఎరిగినవారందరూ గుంపుగా అతనిచుట్టూ చేరారు. అందరూ ప్రశ్నలడుగుతున్నారు.

"ఎక్కడికెళ్లావు వీరేశం? ఎలా మాయమయ్యావు? ఇంతకాలం ఎక్కడున్నావు?"

అందరి ప్రశ్నలకు చిరునవ్వుతో తల వూపుతూ పేరుపేరునా పలకరించసాగాడు.

ఫ్యాక్టరీ యూనియన్ ఆఫీసులో కూర్చుని తీరిగ్గా పేపరు చదువుకుంటున్న యూనియన్ లీడర్ వెంకటేశం చెవిలో ఎవరో వీరేశం వచ్చాడన్న వార్త వేసారు. ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు వెంకటేశం. వార్త తెచ్చినతనివైపు పిచ్చివాడిని చూసినట్లు చూసాడు.

"నువ్వు నిజమే చెబుతున్నావా? లేకపోతే మందు కొట్టొచ్చావా? అయిదేళ్లక్రితం ఫ్యాక్టరీలోంచి హఠాత్తుగా మాయమైపోయిన వీరేశం తిరిగి ఫ్యాక్టరీలో ప్రత్యక్షం కావడమేమిటి?" అని ప్రశ్నించాడు.

"నేను నిజమే చెబుతున్నానన్నా. అందరూ అతన్ని చూడడానికి వెళ్తున్నారు" అని చెప్పి అతను వెళ్లిపోయాడు.

వెంకటేశం కుర్చీలో కూలబడ్డాడు. అతనికి అంతా అయోమయంగా ఉంది. గతం కళ్ల ముందు మెదిలింది. అయిదేళ్ల క్రితం వీరేశం హఠాత్తుగా ఫ్యాక్టరీలోనుంచి మాయమయ్యాడు. అతడు ఫర్నెస్ దగ్గర పని చేసేవాడు కాబట్టి ఫర్నెస్‌లో పడిపోయి ఉంటాడని కొందరు ఊహించినా అతడు పడడాన్ని చూసిన వాళ్లెవ్వరూ లేరు. ఫర్నెస్‌ను ఆపడానికి యాజమాన్యం ఒప్పుకోలేదు. ఆ సమయంలో ఫర్నెస్‌లో కోట్ల ఖరీదు చేసే అల్లాయ్ స్టీల్ టన్నుల కొద్దీ ద్రవ రూపంలో మరుగుతోంది. అది కాస్టింగ్ రూపంలో ఎక్స్‌పోర్ట్‌కి వెళ్లాలి. యూనియన్ లీడర్‌గా తను అప్పుడు కొంత గొడవ చేసాడు. యాజమాన్యం బేరం పెట్టింది. తన వాటా తనకు దక్కింది. ఫ్యాక్టరీ డిపార్ట్‌మెంట్‌వారినీ, పోలీసువారినీ, ఇతర ప్రభుత్వ శాఖల్నీ యాజమాన్యమే మేనేజ్ చేసింది.

వీరేశం కుటుంబ సభ్యులు కొంతకాలం గొడవ చేసారు. కానీ విసిగిపోయి ఓపిక నశించిన వీరేశం భార్య పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. ఈలోపుగా యాజమాన్యం వీరేశం కంపెనీ వదిలి పారిపోయాడని పుకాకు పుట్టించింది. అది వ్యాపించడానికి తనవంతు సాయం తనూ చేసాడు. క్రమంగా ఆ సంఘటన మరుగున పడింది. అలాంటిది ఇవాళ మళ్లీ అతను తిరిగి రావడమేమిటి? అంటే అతను చనిపోలేదన్న మాట. కుర్చీలోంచి ఉత్సాహంగా లేచాడు వెంకటేశం. వీరేశాన్ని పరామర్శించడానికి బయలుదేరాడు. వెంకటేశం షాప్ ఫ్లోరు చేరేసరికి అక్కడంతా గందరగోళంగా ఉంది. వీరేశం చుట్టూ పెద్ద గుంపు. అందరూ అతన్ని ప్రశ్నలడుగుతున్నారు.

"ఇంతకాలం ఎక్కడికెళ్లావు?" అన్న ప్రశ్ననే అందరూ తమదైన రీతిలో తిప్పి తిప్పి అడుగుతున్నారు. వీరేశం చిరునవ్వుతో సమాధానాన్ని దాటవేస్తున్నాడు. నెమ్మదిగా అందరినీ దాటుకుని వెళ్లి అతన్ని పరామర్శించాడు వెంకటేశం. అతనివైపు పలకరింపుగా చూసి చిరునవ్వు నవ్వాడు వీరేశం.

ఇంతలో ఫ్యాక్టరీ ఆఫీసులోంచి వర్క్స్ మేనేజర్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ వచ్చారు. జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ అంటే ఎవరోకాదు, యండీ కొడుకే. ఆ పేరుతో కొడుకును వ్యాపారంలో భాగస్వామిని చేసే ప్రయత్నం. వాళ్లు కూడా తమదైన రీతిలో అదే ప్రశ్నను అడిగారు. ఉన్నట్టుండి వీరేశం అందరినీ ఓ ప్రశ్న అడిగారు.


"నా భార్యాపిల్లలు ఎక్కడున్నారు?"

"అంటే నువ్వు ఇంటి నుంచి రావడంలేదా?"

ఇదే ప్రశ్న పలురకాలుగా అందరి నోటి నుండి.

"నీ భార్య పిల్లల్ని తీసుకుని మీ అత్తారింటికి, అదే వాళ్ల పుట్టింటికి వెళ్లిపోయింది'' వెంకటేశం కల్పించుకుని చెప్పాడు.

"నన్ను వెళ్లనివ్వండి. నా భార్యా పిల్లల్ని చూడాలని తహతహలాడుతున్నాను. ఆ తరువాత మీ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెబుతాను'' అన్నాడు వీరేశం. ఫ్యాక్టరీ గేటువైపు నడిచాడు. అతనితోపాటు గుంపు కదిలింది. సెక్యూరిటీ రూములోవున్న ఎలక్ట్రానిక్ పంచ్ మిషన్ దగ్గరికి వెళ్లి జేబులోంచి పంచ్ కార్డు తీసి తాను బయటకి వెళ్తున్నట్లు పంచ్ చేసాడు. అందరూ ఆశ్చర్యంగా చూస్తుండగానే నెమ్మదిగా గేటులోంచి బయటకు వెళ్లిపోయాడు. అందరూ గోలగోలగా చర్చించుకుంటూ తమతమ పనుల వైపు కదిలారు.



★★★

తరువాత ఒక వారంపాటు వీరేశం ఫ్యాక్టరీకి రాలేదు. ఈలోపు పత్రికల్లో అతని గురించి వార్తలు వచ్చాయి. న్యూస్ ఛానళ్లు అతనితో ఇంటర్వ్యూలు తీసుకున్నాయి. 'తాను ఎలా మాయమయ్యాడు? ఇంతకాలం ఎక్కడున్నాడు? తిరిగి ఎలా వచ్చాడు?' అన్న ప్రశ్నలకు మాత్రం వీరేశం సమాధానం చెప్పలేదు. తరువాత చెబుతానని దాటేసాడు.

వారం తరువాత వీరేశం వద్దనుంచి ఫ్యాక్టరీ పర్సనల్ మేనేజర్‌కి ఒక నోటీసు అందింది. పైనుంచి కింద దాకా చదివిన పర్సనల్ మేనేజర్‌కి దానిలోని సారాంశం అర్థం కావడానికి కొంత సమయం పట్టింది.

తాను అయిదేళ్లక్రితం కంపెనీలో మార్నింగ్ షిఫ్ట్‌లోకి ప్రవేశించి మళ్లీ అయిదేళ్ల తరువాత తరువాత మార్నింగ్ షిఫ్టులో బయటకి వచ్చాననీ, అందువల్ల తాను అయిదేళ్లపాటు మూడు షిఫ్టులపాటు పని చేసినట్లు పరిగణించాలనీ, ఈ లెక్కన రోజుకు ఒక షిఫ్టు పని చేస్తే తన జీతం నెలకు ఏడు వేలు కాబట్టి మూడు షిఫ్టులకు ఇరవై ఒక్క వేలు చొప్పున అయిదేళ్లకు అంటే 21,000x12x5=12,60,000, అంటే అక్షరాలా పన్నెండు లక్షల అరవై వేల రూపాయలు జీతంగా చెల్లించాలనీ వీరేశం కోరుతున్నట్లు నోటీసు సారాంశం. పై మొత్తానికి ఈ అయిదేళ్ల కాలంలో చెల్లించిన ఇంక్రిమెంటులూ, అలవెన్సుల, బోనస్ మొత్తాలను కూడా చేర్చాలని కోరడం జరిగింది. పర్సనల్ మేనేజర్‌కి పిచ్చెక్కినట్లయింది. వెంటనే యండి రూమ్‌లోకి పరుగెత్తాడు. విషయం విన్న యండి కోపంగా చూసాడు.

"చేయని పనికి జీతం చెల్లించడమేమిటయ్యా? ఈ వీరేశానికి పిచ్చిగానీ ఎక్కిందా ఏమిటి? నన్నుగానీ వెర్రి వెంగళప్ప అనుకుంటున్నాడా అడగ్గానే లక్షల రూపాయలు ఇవ్వడానికి? అతని నోటీసుకి సమాధానం రాయి పైసా ఇవ్వడానికి కుదరదనీ'' అని యండి పర్సనల్ మేనేజర్‌కి కోపంగా హుకుం జారీ చేసాడు.

ఫ్యాక్టరీ నుంచి సమాధానం అందుకున్న వీరేశం కోర్టులో కేసు వేసాడు. జడ్జీ పరమేశ్వరరావు కేసు కాగితాలను పరిశీలించాడు. 'నా సర్వీసులో ఇలాంటి కేసు చూడలేదు' అనుకున్నారాయన. గత వారంరోజులలో టీవీలో, న్యూస్ పేపర్లలో వీరేశం గురించి కథనాలూ, ఇంటర్వ్యూలు చూస్తూనే వున్నాడు ఆయన. ఈ కేసు తన దగ్గరికే రావడం విచిత్రంగా అనిపించింది ఆయనకు. మరికాసేపు కేసు కాగితాలను పరిశీలించిన తరువాత కేసును యడ్‌మిట్ చేయాలని నిర్ణయించాడు. అనుగుణంగా ఫ్యాక్టరీ యండీకి, సంబంధిత ప్రభుత్వ శాఖాధికారులకు సమన్లు వెళ్లాయి. ఫ్యాక్టరీ యండీ గదిలో అత్యవసర సమావేశం జరుగుతోంది. యండీ, ఆయన కొడుకు , వాళ్ల లాయరు, యూనియన్ తరఫున వెంకటేశం మరికొద్దిమంది ఉన్నారు.

"ఈ వీరేశానికి అతి తెలివి వున్నట్లుంది. లేకపోతే అయిదేళ్లుగా కంపెనీలో నుండి పత్తా లేకుండా పోయి ఇప్పుడు జీతం అడగడమేమిటి? అసలు


పోయినవాడు తిరిగి వచ్చాడంటేనే నాకు అనుమానమేసింది. అయినా చావ కుండా బతికే ఉన్నాడులే అని ఆనందపడ్డాను. ఇప్పుడీ పితలాటకం ఏమిటి?'' ఫ్యాక్టరీ తరపు లాయరు నోరు విప్పాడు.

"అతను మిమ్మల్ని తెలివిగా ఇరికించాడు సార్. అతను మాయమైంది మీ ఫ్యాక్టరీ నుంచేకదా. అతనెలా మాయమయ్యాడంటే మీరేం చెబుతారు? అతను యాక్సిడెంట్‌లో చనిపోయాడని చెప్పలేరుకదా. అలా చెబితే మీరు క్రిమినల్ కేసులో ఇరుక్కుంటారు. ఇంతకాలం ఆ విషయం బయట పెట్ట నందుకు ఎవిడెన్సును నాశనం చేసారని మరో కేసు. అలా కాదు, అతనెక్క డికో పారిపోయాడనుకుందాం. పోలీసులు అయిదేళ్లుగా అతనిని ఎందుకు కనిపెట్టలేకపోయినట్లు? అతను విదేశాలకు వెళ్లాడనడానికి అతని పాస్ పోర్టు లేదని ఇంతకుముందే తేల్చారుకదా'' అన్నాడు లాయర్.

ఈ చర్చ ఇలా సాగుతుండగానే వెంకటేశం ఆలోచనలు మరోలా సాగు

## వింతలు...విశేషాలు


★ ప్రతీరోజు మూత్రపిండాలు ఐదువందల గ్యాలన్ల రక్తాన్ని వడబో స్తాయి.



★ ఒక సెకన్లోని వెయ్యో వంతులో కాంతికిరణం మూడువందల కిలో మీటర్ల దూరం ప్రయాణిస్తుంది.

★ ఇండియానాలో ఒక కోడి 10 అంగుళాల పొడవు, 8 అంగుళాల వెడల్పాయిన గుడ్డును పెట్టింది. 1966లో జరిగిన ఈ సంఘటన తర్వాత మళ్ళీ ఎప్పుడూ ఇలాంటి సంఘటన జరగలేదు. అలా ప్రపంచంలోకెల్లా ఇది అతిపెద్ద కోడిగుడ్డుగా వాసికెక్కింది.

-జయసౌజన్యామూర్తి




తున్నాయి. 'ఇప్పటికి రెండుసార్లు యూనియన్ లీడర్‌గా ఎన్నిక కాగలి గాడు. ఇప్పటిదాకా వర్కర్లకి ఒరగబెట్టిందేమీలేదు.యాజమాన్యానికే అను కూలంగా ప్రవర్తించాడు. అందుకు యాజమాన్యం తగిన విధంగానే బహూ కరిస్తూనే వుంది. కానీ పరిస్థితి మారుతోందనీ, తనమీద వర్కర్లకు అసం తృప్తి పెరుగుతోంది. ఈ కేసును తనకు అనుకూలంగా మార్చుకోవచ్చా?'

ఇంతలో యండీ "ఇప్పుడేం చేద్దాం?'' అన్నాడు నిస్సహాయంగా.

"అసలు వీరేశం ఎలా మాయమయ్యాడో, ఇంతకాలం ఎక్కడికెళ్లాడో తెలియడం ఒక్కటే దీనికి పరిష్కారం. ఆ విషయం అతనెలాగూ కోర్టులో చెప్పక తప్పదు.దానినిబట్టి ఒక నిర్ణయానికి వద్దాం'' అన్నాడు లాయరు. మరికొంతసేపు చర్చించిన మీదట సమావేశం ముగిసింది.

★★★

కోర్టులో వాదోపవాదాలు మొదలయ్యాయి. వివిధ ప్రభుత్వ శాఖల అధి కారుల వాంగ్మూలాలు నమోదయ్యాయి. అయిదేళ్ల క్రితం రికార్డులు కోర్టు ముందు ప్రవేశపెట్టబడ్డాయి. పోలీసు శాఖవారు వీరేశం అదృశ్యం గురించి ఇదమిద్ధంగా ఏమీ చెప్పలేకపోయారు. అతడు కంపెనీ నుండి పారిపోయి ఉంటాడని అనుమానం వ్యక్తం చేసారు. ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌వారు అయిదేళ్లక్రితం సదరు ఫ్యాక్టరీలో ఎలాంటి ప్రమాదం జరిగినట్లు తమ దృష్టికి రాలేదన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం తరపు లాయరు అయిదేళ్ల నుంచీ వీరేశం తమ ఫ్యాక్టరీలో పని చేయలేదనీ, కాబట్టి జీతం చెల్లించే ప్రశ్నే రాదని వాదించాడు. అందుకు అనుగుణంగా ఫ్యాక్టరీలో పని చేసే కొందరు వ్యక్తుల చేత సాక్ష్యం ఇప్పించాడు. అందులో వెంకటేశం కూడా ఉన్నాడు. వీరేశం తరపు లాయరు, ఫ్యాక్టరీ ఆవరణ చుట్టూ ముప్పై అడు గుల ఎత్తుగోడ వుందనీ, అందువల్ల ఫ్యాక్టరీ గోడ దూకి పారిపోవడం అసా ధ్యమనీ, ఫ్యాక్టరీలో కూడా దొంగతనాలు జరిగిన దాఖలాలు లేవనీ, అందు వల్ల అతడు పారిపోయాడనడం సమంజసం కాదనీ వాదించాడు. వీరేశం విదేశాలకు వెళ్లాడనడానికి సాక్ష్యం లేదనీ, అతనికి పాస్‌పోర్టులేదనీ గుర్తు చేసాడు. చివరకు వీరేశం తన వాంగ్మూలాన్ని ఇవ్వడానికి అనుమతిని ఇవ్వ మని జడ్జీగారిని కోరాడు. వీరేశం బోనులోకి వచ్చి నిలబడ్డాడు. ప్రమాణాలు పూర్తయ్యాక జడ్జీ పరమేశ్వరరావు చెప్పాడు.

"వీరేశం! నువ్వు అసలు ఎక్కడికి వెళ్లావు? ఈ అయిదేళ్లూ ఎక్కడు న్నావు? నువ్వు నిజం చెప్పాలి. నువ్వు చెప్పేదాన్నిబట్టే ఈ కేసులో తీర్పుం టుంది'' అప్పుడు వీరేశం జడ్జిగారికి నమస్కరించి ఇలా చెప్పాడు.

"జడ్జీగారూ! అయిదేళ్లక్రితం నేను ఫ్యాక్టరీలో మాయమైపోయిన రోజు ఏం జరిగిందంటే నేను ఫర్నెస్ దగ్గర పని చేసేవాడిని. ఫర్నెస్‌లోకి పైనుంచి ఇనుప స్క్రాప్ దించడాన్ని పర్యవేక్షించడం నా పని. ఆ రోజు భోజనాల వేళలో అందరూ భోజనాలకు బయలుదేరారు. నేను కూడా భోజనానికి వెళ్లబోతూ నా హెల్మెట్‌ని అల్మరాలో పెడదామని వెనక్కు వచ్చాను. అక్కడ ఇనుము స్క్రాప్ అంతా చిందరవందరగా పడి వుంది. హెల్మెట్‌ని పెట్టి వెనక్కి వస్తుండగా కాలికి ఇనుప వస్తువేదో అడ్డు తగిలి ముందుకు తూలాను. చేతికి రెయిలింగ్ అందలేదు. రెయిలింగ్ మధ్యలోంచి సూటిగా ఫర్నెస్‌లోకి పడిపోయాను. అప్పుడు ఫర్నెస్‌లో అల్లాయ్ స్టీల్ ద్రవరూ పంలో ఇంచుమించు రెండువేల డిగ్రీలవద్ద మరుగుతోంది. నా ముఖానికి వేడి ఆవిరి కొట్టడమే నాకు గుర్తుంది. అప్పుడు అక్కడ ఎవ్వరూలేరు. ఆ తరువాత ఏం జరిగిందో నాకు తెలీదు.''

"మరి ఎలా తిరిగొచ్చావ్?'' ఆత్రుతగా అడిగాడు జడ్జి.

"అల్లాయ్ స్టీల్ ద్రవంలో పడ్డ నా శరీరం పూర్తిగా మాడి మసైపోయి అందులో కల్సిపోయింది. అయితే ఒక చిన్న మాంసం ముద్ద మాత్రం కరి

గిపోకుండా స్టీలులో వుండిపోయింది. అదే స్టీలుని మరుసటిరోజు కాస్టింగ్ చేసి అమెరికాకు ఎగుమతి చేసారు. ఆ కాస్టింగ్‌ను వారు ఒక ఉపగ్రహం తయారీలో వాడారు. మీకు గుర్తుండే వుంటుంది. అయిదేళ్ల క్రితం అమెరికా వారు ప్రయోగించిన ఒక ఉపగ్రహం విఫలమై అంతరిక్షంలోకి వెళ్లిపోయింది. ఆ ఉపగ్రహంలోనే ఈ కాస్టింగ్ వాడారు. అందులో నా శరీరానికి సంబంధించిన మాంసం ముక్క ఉండిపోయింది. ఈ ఉపగ్రహం గ్రహాంతరవాసులకు దొరికింది. వారు మనకన్నా సాంకేతికంగా ఎంతో ముందున్నారు. వారు ఉపగ్రహంలోని కాస్టింగ్‌లో వున్న నా శరీరం మాంసం ముక్కని గమనించి దాని సాయంతో తమ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నన్ను యధాప్రకారం అంటే నేను చనిపోయిన ముందు ఎలా వున్నానో, దుస్తులు, వస్తువులతోసహా అలా తయారు చేసారు. నేను ఫర్నేస్‌లో పడిన తరువాత ఏం జరిగిందో వాళ్లే చెప్పారు. నన్ను యధాప్రకారం ఫ్యాక్టరీలో దించి వెళ్లారు. వారు సాంకేతికంగా ఎంతో ఉన్నత స్థితిలో వున్నవారు. ఎవరికీ కనబడరు తాము అనుకుంటే తప్ప. ఇదంతా జరగడానికి అయిదేళ్లు పట్టింది. ఈ అయిదేళ్లూ నా భార్యాపిల్లలు ఎన్నో కష్టాలు పడ్డారు. అయ్యా! నేను ఆ రోజు ఫ్యాక్టరీలో డ్యూటీ ఎక్కాను. మళ్లీ అయిదేళ్ల తరువాత వారం క్రితం డ్యూటీ దిగాను. అంటే సాంకేతికంగా ఈ అయిదేళ్లూ నేను ఫ్యాక్టరీ ఆవరణలో డ్యూటీలో వున్నట్లు లెక్కేకదా. నాకు న్యాయం జరిపించండి'' అని చేతులెత్తి నమస్కరించాడు వీరేశం.

"నాన్సెన్స్'' అన్న పదం అప్రయత్నంగా జడ్జీ పరమేశ్వరరావు నోటి నుండి వెలువడింది. కోర్టులో గందరగోళం చెలరేగింది. అందరూ గోలగోలగా మాట్లాడుకోడవం మొదలుపెట్టారు. యండీ, లాయరు అయోమయంగా ఒకళ్ల ముఖాలు ఒకరు చూసుకున్నారు.


జడ్జీ పరమేశ్వరరావు సుత్తితో కొట్టి "ఆర్డర్...ఆర్డర్...'' అని చెప్పాడు. అయినా ఒక అయిదు నిముషాలకుగానీ హడావుడి తగ్గలేదు.

"కోర్టు మధ్యాహ్నానికి వాయిదా వేయడమైనది'' అని చెప్పి పరమేశ్వరరావు లేచిపోయాడు. తన రూములో కూర్చుని పరమేశ్వరరావు తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. వీరేశం ఇచ్చిన వాంగ్మూలం అతనికి అయోమయంగా ఉంది. అసలు అది ఒక కట్టుకథలాగా వుంది. దాని ప్రకారమైతే కేసును కొట్టేయాలి. కానీ ఎందుకో అతని మనస్సు ఒప్పుకోవడంలేదు. వీరేశం ఇచ్చిన వాంగ్మూలాన్ని మరోసారి చదివాడు. ఎక్కడో ఏదో పాయింటుంది. ఏమిటది? మరి కాసేపు ఆలోచించిన తరువాత పరమేశ్వరరావుకి బోధపడింది. వెంటనే స్టెనోని పిలిచి డిక్టేషన్ ఇవ్వడం మొదలుపెట్టాడు. కోర్టు సమావేశమవ్వగానే జడ్జీ పరమేశ్వరరావు తన తీర్పుని చదివి వినిపించాడు.

"ఇది ఒక అపూర్వమైన కేసు. నిజానికి ఇది కొట్టేయాల్సిన కేసు. వీరేశం చెప్పిన కథ తార్కికంగా అంగీకరించలేనిది. సైన్సు ఒప్పుకోనిది. కానీ అతడు చెప్పినదానికి ప్రత్యామ్నాయాన్ని ఇంతవరకూ ప్రతిపక్షులెవ్వరూ చూపలేకపోయారు. ఫ్యాక్టరీవారు అసలు ప్రమాదమే జరగలేదంటున్నారు. అయితే వీరేశం ఎలా మాయమయినట్టు? అతడు తమ ఫ్యాక్టరీలో ఈ అయిదేళ్లూ పని చేయనట్లు సాక్ష్యాలు చూపారు. ఇదే శ్రద్ధ అతడు మాయమయినప్పుడు ఎందుకు చూపలేదు. ఇక పోలీసు శాఖవారు అతడు పారిపోయాడని చేతులు దులువుకున్నారు. మరి అతని ఆచూకీ ఎందుకు తెలుసుకోలేకపోయారు? ఫ్యాక్టరీ గోడ దాటి వెళ్లడం దాదాపు అసాధ్యమని తెలుస్తోంది. విదేశాలకెళ్లడానికి అతడికి స్థోమతలేదు, పాస్‌పోర్టులేదు. మరి వీరేశం ఏమయినట్టు? అంటే పోలీసువారు తగిన శ్రద్ధ చూపలేదు. నిర్లక్ష్యం చేసారు. సాటి మనిషివట్ల నిర్లక్ష్యం. మిగతా ప్రభుత్వ శాఖలవారి తీరూ ఇలాగే వుంది. ఇవాళ వీరేశం తిరిగి వచ్చాడు. రానివారి, రాలేనివారి సంగతేమిటి? మీరు ఫ్యాక్టరీ యాజమాన్యంతో కుమ్మక్కయినట్టు స్పష్టంగా తెలుస్తోంది. అందువల్ల వీరేశం వాదనని కోర్టు నమ్ముతోంది. నిజానికి కోర్టువారికీ పరిస్థితిని మీరే కల్పించారు. అందువల్ల ఫ్యాక్టరీ యాజమాన్యంవారు అతడు కోరినట్లుగా జీతం చెల్లించాలి. జరిగిన యాక్సిడెంట్‌ను కప్పిపుచ్చినందుకు వారిపై కేసు నమోదు చేయవలసిందిగా పోలీసువారిని ఆదేశిస్తున్నాను. ఈ కేసును ఎస్పీ స్థాయి అధికారి దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశిస్తున్నాను. ఇక వీరేశం చెప్పిన కథలోని తార్కికత గురించి, మన మత విశ్వాసాల ప్రకారం దేవుడు అన్యాయాన్ని శిక్షించి న్యాయాన్ని కాపాడతాడు. గ్రహాంతరవాసుల స్థానంలో దేవుడిని ఊహించుకుని చూడండి. అతడు చెప్పిన కథలో తార్కికత అర్థమవుతుంది'' అని తన తీర్పు ముగించాడు.

కోర్టు హాలులో ఒక్క నిమషంపాటు నిశ్శబ్దం. తరువాత మొదలైన చప్పట్లు పదినిముషాలసేపు సాగుతూనే వున్నాయి.

★



## గాయనిగా టాబు

'ఇదీ సంగతి' సినిమాలో తన అందచందాలను నిర్మొహమాటంగా ఆరేసిన టాబు తను మిగతా కుర్రహీరోయిన్లకి ఏమీ తీసిపోనని చెప్పడానికి తెగ ప్రయత్నం చేసింది. కానీ ఆమె ప్రయత్నం బెడిసికొట్టింది. ఆ సినిమా ఫ్లాప్ అయింది. చాందినీబార్, చీనీ కమ్ లాంటి సినిమాలు మళ్లీ మళ్లీ రావడం లేదు. అందుకనే ఏమో తనకి పాటలు పాడాలని వుందని చెబుతోంది టాబు. అది కూడా ఎ.ఆర్.రెహమాన్‌తో కలిసి పాడుతుందట.

